ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
సోమవారం 23 డిసెంబరు 2024



అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి



మేడ్చల్ టౌన్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రసన్న కుమారి ప్రతిభను చాటాలని 'మేడ్చల్' కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్ యాదవ్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఆమెను ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వం తరఫున సాయం అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



విలీనంపై కసరత్తు

- పరిగి బల్దియాలోకి ఆరు గ్రామాలు
- వ్యతిరేకిస్తున్న ఐదు ఊర్ల ప్రజలు
- పాలకవర్గానికి దగ్గరపడుతున్న గడువు
- విలీన గ్రామాలతోనే ఎన్నికలు?

వివరాలు 7లో..



వార్డు ఆఫీసర్లు వచ్చేస్తున్నారు!

- నాలుగు మున్సిపాలిటీల్లో 97 వార్డులు
- కొడంగల్, పరిగికి పూర్తిస్థాయి కమిషనర్లు
- ప్రజలకు అందనున్న మెరుగైన సేవలు
- ప్రక్షాళన దిశగా మున్సిపల్ వ్యవస్థ

వివరాలు 8లో..



దేశాభివృద్ధికి తోడ్పడాలి

- బీహెచ్ఈఎల్ మాజీ సీఎండీ ప్రసాదరావు
- శామీర్‌పేటలోని ఐపీఈలో అలుమ్నీ మీట్-2024
- హాజరైన పూర్వ విద్యార్థులు

వివరాలు 7లో..

అంతా మా ఇష్టం!



కీసరలో అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనం

ఇష్టారీతిన అక్రమ నిర్మాణాలు

- నిబంధనలు పాటించకుండా సెల్లార్ల తవ్వకాలు
- అనుమతి లేకుండా ఫంక్షన్‌హాల్, రిసార్ట్స్ నిర్మాణం
- జోరుగా సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి
- దమ్మాయిగూడ బల్దియా పరిధిలో ఇష్టారాజ్యం

ప్రభుత్వ నియమ, నిబంధనలు తమకేమీ పట్టవన్నట్లుగా సెల్లార్ తవ్వకాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలను జోరుగా చేపడుతున్నారు. దీనికితోడు అనుమతులు లేకుండా పెద్ద సంఖ్యలో ఫంక్షన్ హాళ్లు, రిసార్టులు నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని విలీన గ్రామాల్లో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక కథనం.

కీసర, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర, చీర్యాల్, యాద్గార్‌పల్లి, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలు విలీనమయ్యాయి. ఇందుల్లో మేజర్ గ్రామ పంచాయతీలైన కీసర, చీర్యాల్ గ్రామాల్లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నాయి. ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో ఆరు అంతస్తులు, మూడు భవనాలు అన్నట్లు సాగుతున్నాయి అక్రమ నిర్మాణాలు. ఆయా గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అయిందే మంచికి అన్నట్లు అక్రమార్కులు, అధికారులు కుమ్మక్కై విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

చీర్యాల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 78, 81 అనుమతులు లేకుండా రస్టిక్ వోగ్ పేరిట ఫంక్షన్‌హాల్‌ను నిర్మాణం చేస్తున్నారు. దీనికితోడు అక్కడే సుమారు 15 విశ్రాంతి గదులను నిర్మిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఏర్పాటు చేసిన కంటైనర్ల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లను ఆకర్షించి అక్కడ రకరకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇది అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా కూడా మారింది. లేట్ నైట్ పార్టీలు, మద్యం ఏరులైపారుతున్నా సంబంధిత అధికారులు ఆ రిసార్ట్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో పడి ఎం జరిగినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వీకెండ్‌లో మాత్రం గ్రూపులు, గ్రూపులుగా విభజించి

- మిగతా 8వ పేజీలో..

చీర్యాల్‌లో రస్టిక్ వోగ్ రిసార్ట్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాల్



నోటీసులకే పరిమితం

నియమ, నిబంధనలకు తూట్లు పొడిచి చీర్యాల్ గ్రామంలో జోరుగా సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమార్కులు అనుమతులు ఒకలా తీసుకొని, నిర్మాణాలు మరొకలా చేపడుతున్నారు. సెల్లార్ తవ్వకాల విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు నోటీసులకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ నోటీసులు ఇచ్చినా తమకేం పట్టన్నట్లు అక్రమార్కులు నిర్మాణాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు.



మందులు అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ఆరోగ్యమే నిజమైన సంపద

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- గిరిగేట్‌పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

వికారాబాద్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యమే మన నిజమైన సంపద అని, ఎన్ని ఆస్తులు ఉన్నా ఆరోగ్యంగా లేకపోతే జీవితంలో ఆనందం ఉండదని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామంలో ఆదివారం గ్యాక్ చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు గ్రామస్తులకు అవసరమైన చికిత్స అందించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ మాట్లాడుతూ 'గ్యాక్ ట్రస్ట్‌ను తమ కుటుంబ సభ్యుల పేరుతో ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్యాక్ అంటే జర్మన్ భాషలో 'ఆపదలో ఆదుకోవడం' అనే అర్థం వస్తుందన్నారు. కరోనా సమయంలో తన శ్రీమతి మృతి చెందడం ఎప్పటికీ బాధగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నట్లు

- మిగతా 8వ పేజీలో..

ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రవిచంద్రన్

తాండూరు,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి) : తాండూరులో తక్షణమే ఈఎస్ఐ డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని అవుట్ సోర్సింగ్ మున్సిపల్ స్టాఫ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్రన్ డిమాండ్ చేశారు. వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని ఆదివారం తాండూరులో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు తక్షణమే రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి, జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గడ్డం అశోక్, గోపాల్, మున్సిపల్ యూనియన్ నాయకులు నర్సింహ, వెంకటప్ప, వెంకటేశ్, విజయలక్ష్మి, దేవి మంజుల, సువర్ణ, యాదమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ రవాణాకు అడ్డాగా రైల్వే స్టేషన్లు



రైలు వాష్‌రూంలో దాచిన రేషన్ బియ్యం బస్తాలు

- రాష్ట్రం దాటుతున్న రేషన్ బియ్యం
- నగరం నుంచి ఆటోల్లో స్టేషన్లకు తరలింపు
- అక్కడి నుంచి యథేచ్ఛగా రవాణా
- కొత్త దందాకు తెరలేపిన వ్యాపారులు

మేడ్చల్ ప్రతినిధి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం యథేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు. వ్యాపారులు సేకరించిన రేషన్ బియ్యంను తమ తెలివితేటలను ఉపయోగించి రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీనికి అడ్డాగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని రైల్వేస్టేషన్లు మారాయి. ప్రతీ నెలా బియ్యం తీసుకున్న లబ్ధిదారులు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఎక్కువగా మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు వీటిని తరలిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన రేషన్ బియ్యాన్ని ఎవరికీ అనుమానం రాకుండా ఆటోల ద్వారా జిల్లాలోని నగర శివారు ప్రాంతాలైన మేడ్చల్, ఘట్‌కేసర్, చర్లపల్లి రైల్వేస్టేషన్లకు చేర్చుతున్నారు. ఆయా రైల్వేస్టేషన్‌లో పెద్దగా సందడి ఉండదు కాబట్టి ఎవరికి అనుమానం రాకుండా ప్యాసింజర్ రైళ్ల ద్వారా బియ్యాన్ని మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. రైలులో కూడా ఎవరికి అనుమానం రాకుండా బాత్రుమ్‌ల్లో, రైలు డబ్బాల్లో పైన బియ్యం సంచులను వేస్తున్నారు. రైలులో ఒకే డబ్బాలో ఈ రేషన్ బియ్యం సంచులను వేయకుండా వేర్వేరు డబ్బాల్లో ఒకటి రెండు చొప్పున సంచులను ఉంచుతున్నారు. ప్యాసింజర్ రైలులు కాబట్టి పెద్దగా ఎవరూ పట్టించుకోకపోవడం కూడా అక్రమ వ్యాపారులకు కలిసి వస్తున్నది. రైళ్లల్లో ఎవరైనా చూస్తే రేషన్ బియ్యం సంచులతో తమకు సంబంధం లేనట్లుగా వారు ప్రవర్తిస్తున్నారు. సాఫీగా తమ ప్రాంతానికి చేరితే అక్కడ వీరు తమ సంచులను దింపుకుంటారు. లేకుంటే మధ్యలో ఎవరైనా అధికారుల తనిఖీల్లో విషయం బయటపడితే తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తారు.

కూలీలకు టికెట్ ఇప్పించి..

మరికొంత మంది వ్యాపారులు మరీ తెలివిగా వ్యవహరిస్తున్నారు. ఇందుకోసం అమాయక కూలీలను తమకు పావులుగా వాడుకుంటున్నారు. రైల్వేస్టేషన్‌లలో కూలీలకు రైల్వేటికెట్ ఇప్పించి సంచులను అప్పగించి వారు జారుకుంటున్నారు. సాఫీగా అక్కడకు చేరుకుంటే ఓకే. లేకుంటే వారెవరో తమకు తెలియదన్నట్లుగా ఉంటున్నారు. ఇలా జోరుగా సాగుతోంది రేషన్ బియ్యం దందా. గతంలో వీరి అక్రమ వ్యాపారాన్ని రైల్వే అధికారులు గుర్తించినప్పటికీ, తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నగరంలోని మలక్‌పేట్ దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి కూడా ఆటోలో తీసుకువచ్చి రేషన్ బియ్యాన్ని కొందరు గుట్టు చప్పుడు కాకుండా నాందేడుకు వెళ్లే రైలులో తరలిస్తున్నారు. అధికారుల నిఘా కొరవడినంత కాలం వీరి దందా యథేచ్ఛగా సాగే అవకాశముంది.

వెంకటస్వామి అడుగుజాడల్లో నడవాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్



వెంకటస్వామి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

వికారాబాద్, డిసెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పనిచేసిన వెంకటస్వామి దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో వెంకటస్వామి వర్ధంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, సాంఘిక సంక్షేమ అధికారి మల్లేశం, డీఐఎస్‌వో హన్మంతరావు, హాస్టల్ వార్డెన్లు వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాండూరు: మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారం తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కార్యాలయం సిబ్బది మాణిక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన మార్గంతో సంకల్ప శక్తి



మాట్లాడుతున్న సినీ ఫైట్‌మాస్టర్లు రామ్‌లక్ష్మణ్



- పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయభాస్కర్‌రెడ్డి
- కొనసాగుతున్న ధ్యాన మహాయాగ వేడుకలు
- తెలుగు రాష్ట్రాల నుంచి తరలివస్తున్న ధ్యానులు
- ఆకట్టుకున్న నృత్యాలు, ఆధ్యాత్మిక సందేశాలు

కడ్తాల్ , డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మానవతా విలువల పెంపు, ఆరోగ్య సమాజ నిర్మాణం, ఆనందమయ జీవనానికి ధ్యానం గొప్ప మార్గమని మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ధ్యానంతో సహనం, సంకల్పశక్తి సిద్ధిస్తుందని, అది వ్యక్తి పురోగమనానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో ధ్యాన మహాయాగం-3 వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. రెండవరోజు ఆదివారం తెలుగు రాష్ట్రాల నుండి ధ్యానులు, సాధకులు, పిరమిడ్ మాస్టర్లు, ఆధ్యాత్మిక వేత్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 4 గంటల నుంచి 5 గంటల వరకు మాస్టర్ వెంకటేశ్ యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా చైతన్య, తేజలు వేద పఠనం నిర్వహించారు. అనంతరం 5 గంటల నుంచి 8 గంటల వరకు ఫ్లూట్ మాస్టర్ గణేశ్, సంజయ్‌కింగ్‌ల బృందం సంగీత నాద గానంతో ప్రాతఃకాలం సామూహిక ధ్యానం నిర్వహించారు. అనంతరం పత్రీజీ

- మిగతా 7వ పేజీలో...

సండే సందడి



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో కోట్‌పల్లి ప్రాజెక్టు పరిసరాలు ఆదివారం సందడిగా కనిపించాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులతో ప్రాజెక్టును వీక్షించడానికి వచ్చిన పర్యాటకులు సాయంత్రం వరకు సరదాగా గడిపారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. కొంతమంది ప్రాజెక్టు నీటిలో బోటింగ్ చేస్తూ సరదగా గడిపారు.

- ధారూరు, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి)

కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు



నియామక పత్రం అందుకుంటున్న భానుచందర్

మేడ్చల్ టౌన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కుమార్ సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా భానుచందర్‌ను నియమిస్తూ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కష్టపడి పార్టీ కోసం పని చేసి గుర్తింపు పొందాలన్నారు. పని చేసే వారికి పార్టీలో ఉన్నత పదవులు లభిస్తాయన్నారు. కాగా, తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేకూరుస్తానని భానుచందర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పానుగంటి మహేష్, కొమ్మ రాజు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

మేడ్చల్ టౌన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా అవసరాలను తీర్చడానికి దాతలు ముందుకు రావాలని మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలోని 14వార్డు బాలాజీ నగర్ రోడ్డు నంబర్1 లో నరసింహారావు జ్ఞాపకార్థం ఆయన తనయులు నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని చైర్‌పర్సన్ దీపిక ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సింహారావు స్మారక చిహ్నంగా ప్రజలకు ఉపయోగపడే అంగన్‌వాడీ భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, దాతలు కిషన్‌రావు, మోహన్‌రావు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

● పరిగి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని నార్మాక్స్ మాజీ డైరెక్టర్ బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పరిగిలో ఎన్‌వీ చాంపియన్ టెన్నిస్ స్పోర్ట్స్ అకాడమీని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్, నాయకులు ఉన్నారు.

గుంతల రోడ్డుకు మోక్షం

- సాఫీగా సాగుతున్న ప్రయాణం
- రూ.2 కోట్లతో 1.2 కి.మీ. బీటీ రోడ్డు
- వాహనదారులు, ప్రయాణికుల హర్షం



ఎంపీ పటేల్‌గూడ నుంచి బొంగ్లూర్ మధ్య వేసిన డబుల్ రోడ్డు

ఆదిభట్ల, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలో పాడైపోయిన అంతర్గత రోడ్లతో పాటు, ప్రధాన రోడ్ల నిర్మాణంపై పాలకవర్గం దృష్టి సారించింది. మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డు ఎంపీ పటేల్‌గూడ నుంచి బొంగ్లూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా ఉండేది. దాంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడేవారు. దాంతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి టీయూఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నుంచి రూ.2కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈమేరకు బొంగ్లూర్ నుంచి ఎంపీ పటేల్‌గూడ రోడ్డు వరకు 1.2 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టారు. దాంతో వాహనదారులు, ప్రయాణికులు సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీ పటేల్‌గూడ రోడ్డు నుంచి బొంగ్లూర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించారు. దాంతో మున్సిపాలిటీకి కొత్త శోభ సంతరించుకుంది. ఏళ్ల తరబడి రోడ్లు బాగా లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు, నానా ఇబ్బందులు పడ్డారు.

ఇబ్బందులు తీరాయి



బొంగ్లూర్ గ్రామం నుంచి చౌరస్తా వరకు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో గతంలో వాహనాదారులు ఈ రహదారిపై ప్రయాణమంటేనే భయపడేవారు. డబుల్ రోడ్డు వేయడంతో ఇబ్బందులు తప్పాయి. రోడ్డు అందుబాటులోకి రావడంతో వాహనదారులు, ప్రయాణికుల కష్టాలు తీరాయి. చాలా వరకు ప్రమాదాలు కూడా తగ్గాయి.

- మర్రి అర్చనా రాంరెడ్డి, కౌన్సిలర్, బొంగ్లూర్

అంతర్గత రోడ్లు, డ్రైనేజీపై వ్యవస్థపై దృష్టి



ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టాం. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీకి అధిక నిధులు తీసుకొస్తాం. ఇప్పటికే చాలావరకు కాలనీల్లో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేశాం.

- మర్రి నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, ఆదిభట్ల

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఆమనగల్లు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం దశలవారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వస్పుల శ్రీశైలం అన్నారు. పేదల సొంతింటి కల త్వరలోనే సాకారం కాబోతుందన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ నవచైతన్య కాలనీలో ఆదివారం శ్రీశైలం పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వేను ఆయన పరిశీలించారు. వార్డు ఇన్‌చార్జి హేమలత, జంతుకగిరి తదితరులు ఉన్నారు.

న్యాయ పోరాటంతోనే ప్లాట్లను సాధించుకుంటాం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది జుబేర్ అక్రం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): న్యాయపోరాటంతోనే ప్లాట్లను సాధించుకుంటామని కొర్రెముల ఏకశీలనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. కొర్రెముల ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ న్యాయవాది జుబేర్ అక్రం మాట్లాడుతూ.. అన్ని కేసుల్లో కొర్రెముల ఏకశీల నగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ విజయం సాధించిందని తెలిపారు. కొర్రెముల రెవెన్యూ పరిధి సర్వేనెంబర్లు 739 నుంచి 749లలోని 140 ఎకరాల్లో 1985లో ఏకశీలనగర్ వెంచర్ చేశారని గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్లాట్లు క్రయవిక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. 2006లో బిల్డర్ వెంకటేష్ అందులోని సర్వేనెంబర్లు 739, 740, 741, 742 పార్టు పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి పట్టాదారు పాసుపుస్తకాలు పొంది న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. పట్టదారుపాసుపుస్తకాలకు సంబంధించిన మ్యూటేషన్‌ను న్యాయస్థానం 2009లో రద్దుచేసిందని తెలిపారు. ఇలా అన్ని కేసుల్లో బిల్డర్ వెంకటేష్ అపజయం పొందారని చెప్పారు. డబ్బు, పోలీసు బలంతో ఏకశీల నగర్ వెంచర్‌లోకి ప్లాట్ల ఓనర్స్‌ను రానివ్వడం లేదని ఆరోపించారు. అన్ని అనుమతులతో ఇళ్ల నిర్మాణం సైతం చేపడుతామని ధీమా వ్యక్తంచేశారు. ఏకశీల నగర్ ప్లాట్ల ఓనర్స్ విజయం సాధించే తరుణం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశీల నగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావ్, ఉపాధ్యక్షుడు శివారెడ్డి, కార్యదర్శి విజయసేనారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు



రైతులకు ఇంటి స్థలాల పట్టాలు అందిస్తున్న తహసీల్దార్, సబ్‌రిజిస్ట్రార్

కొడంగల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మెడికల్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటులో భాగంగా సర్వే నెంబర్ 19లో భూములు ఇచ్చిన రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. సర్వే నెంబర్ 19 పరిధిలోని అసైన్డ్ భూములకు పరిహారం అందించగా ఇంటి స్థలాల పట్టాలను అందించే ప్రక్రియను వేగవంతం చేశారు. రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పలువురు రైతులకు పట్టాలు అందించగా.. మిగతా వారికి పూర్తిస్థాయిలో అందిచనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, పరిహారం పూర్తిస్థాయిలో అందించిన తర్వాత పనులు చేపట్టాలని రైతులు ఇటీవలే సర్వే సిబ్బందితో తెలిపారు. దాంతో అధికారులు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

చేవెళ్ల, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సంఘం సమైఖ్య నాయకులు సృజన్, శ్రీధర్, గీతానందరావు. కన్నా తెలిపారు. ఈమేరకు ఈనెల 29న నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించే సమ్మేళనం పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో చిన్నారులకు దేహదారుఢ్యం

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మార్షల్ ఆర్ట్స్‌తో చిన్నారులకు దేహదారుఢ్యంతో పాటు మనోధైర్యం పెరుగుతుందని మద్దూరి ఫౌండేషన్ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దూరి అశోక్ గౌడ్ అన్నారు. షాద్‌నగర్ గ్రీన్‌పార్క్ ఫంక్షన్‌హాలులో ఆదివారం టాటారత్న మెమోరియల్ టోర్నమెంట్ పేరిట సౌత్ ఇండియన్ కుంగ్‌ఫూ కరాటే తైక్వాండో చాంపియన్‌షిప్ నిర్వహించారు. ముగింపు ఉత్సవానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై బహుమతులందించారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి

యాచారం, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మార్కెట్ కమిటీ పదవులు ముఖ్యం కాదని, పేదల కష్టాలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతీ కార్యకర్త చొరవ తీసుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నర్సింహ, ఎండీ అక్బర్‌లు తెలిపారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డైరెక్టర్లను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎంపీపీ పదవులను అత్యధిక సంఖ్యలో దక్కించుకునేందుకు కృషి చేయాలన్నారు. తిరుమలేష్, భాస్కర్‌గుప్తా, భట్టు శ్రీనివాస్, వెంకటరెడ్డి, లక్ష్మయ్య తదితరులున్నారు.

ఈటల ఆధ్వర్యంలో బీజేపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేట, సింగాయిపల్లి ప్రాంతాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో ఆయన నివాసంలో బీజేపీలో చేరారు. ఈమేరకు బీజేపీ జిల్లా కార్యదర్శి హైమారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి రాజేందర్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెన్న కిషన్‌రెడ్డికి లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అవార్డు



చెన్న కిషన్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపిక బహూకరిస్తున్న పెట్రిషియో, ఏపీ సింగ్, పాటిహిల్

కడ్తాల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా లయన్స్‌క్లబ్ ద్వారా సేవలందిస్తున్న కడ్తాల మండల కేంద్రానికి చెందిన క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్నకిషన్‌రెడ్డికి లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అవార్డు వరించింది. ఈమేరకు అంతర్జాతీయ క్లబ్ అధ్యక్షుడు పెట్రిషియో, ఉపాధ్యక్షుడు ఏపీ సింగ్, అంతర్జాతీయ ఫౌండేషన్ చైర్‌పర్సన్ పాటిహిల్, డైరెక్టర్ బాబూరావులు ఆయన్ను అభినందించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 52వ ఇసామి సమావేశంలో చెన్నకిషన్‌రెడ్డి సేవలను వారు కొనియాడారు. రెండు దశాబ్దాలుగా లయన్స్‌క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలను అభినందించి సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కోసం అత్యధికంగా విరాళాలను సేకరించిన చెన్నకిషన్ రెడ్డిని అంతర్జాతీయ స్థాయి సభ్యులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌కు తమ వంతు విరాళాలు అందిస్తే సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 8 జిల్లాల్లో దేశంలోనే అత్యధికంగా విరాళాలు సేకరించినట్లు చెన్నకిషన్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో సునీల్‌కుమార్, నరేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కోటేశ్వర్ రావు, మహేందర్‌కుమార్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పాషా, మహేశ్, గుజ్జరి నర్సింహ, అంజయ్య, విక్రమ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ చరిత్రను ప్రజలకు చాటి చెప్పాలి

పార్టీ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య



షాద్‌నగర్ అర్బన్: పోస్టర్లను విడుదల ఆవిష్కరిస్తున్న నాయకులు

షాద్‌నగర్ అర్బన్/షాబాద్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) చరిత్రను, సాధించిన ఉద్యమ ఫలితాలను ప్రజలకు వివరించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య పిలుపునిచ్చారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్ళ పూర్తి కావస్తున్న సేవద్యంలో శతవసంతోత్సవాలను సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం షాద్‌నగర్‌లో నాయకులతో కలిసి జంగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న కాన్పూర్ నగరంలో సీపీఐ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. స్వాతంత్య్ర సమరంలో పాటు పేదలకు భూమి, భుక్తి నుంచి కల్పించాలని ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు పేదల పక్షాన పోరాటాలు చేస్తున్న సీపీఐ చరిత్రను ప్రతీ వ్యక్తికి తెలియజేయాలన్నారు. 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని వందేళ్లకు చేరుతున్న సందర్భంగా వేడుకల, ఎల్బీనగర్ ప్రాంతాలలో భారీ బహిరంగ సభలను నిర్వహించబోతున్నట్లు జంగయ్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పానుగంటి పర్వతాలు, శ్రీనునాయక్, చందునాయక్, లింగం నాయక్, చంద్రబాబు, కిషన్, పవన్ చౌహాన్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షాబాద్ మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని నాయకులతో కలిసి జంగయ్య పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉత్సవాలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26న రంగారెడ్డి జిల్లాలోని గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఎగురవేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు రాములు, శేఖర్, శ్రీశైలం, రాములు, రమురా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి తోడ్పడాలి

- బీహెచ్ఈఎల్ మాజీ సీఎండీ ప్రసాదరావు
- శామీర్‌పేటలోని ఐపీఈలో అలుమ్నీ మీట్-2024



మాట్లాడుతున్న బెల్ మాజీ సీఎండీ ప్రసాదరావు

శామీర్‌పేట, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఐపీఈలో చదువుకున్న విద్యార్థులు వృత్తిలో అంకితభావం కలిగి ఉంటూ ఉత్తమ సేవలందించి దేశాభివృద్ధికి బాధ్యతగా తోడ్పడాలని బీహెచ్ఈఎల్(బెల్) మాజీ సీఎండీ, ఐపీఈ గవర్నింగ్ బోర్డ్ మెంబర్ ప్రసాదరావు హితవు పలికారు. శనివారం సాయంత్రం శామీర్‌పేటలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ)లో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అలుమ్నీ మీట్-2024(పూర్వ విద్యార్థుల సమావేశం) నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాదరావు మాట్లాడుతూ ఐపీఈలో చదువు పూర్తిచేసిన విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలన్నారు. ఐపీఈ బోర్డ్ గవర్నింగ్ అధ్యక్షుడు కాకి మాధవరావు(రిటైర్డ్ ఐఏఎస్) మాట్లాడుతూ ఆర్థిక విలువలతో పాటు మానవ విలువలు ఎంతో ముఖ్యమని చెప్పారు. ఐపీఈ విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యనభ్యసిస్తూ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని, సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఐపీఈ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి అలుమ్నీ మీట్‌కు వచ్చిన పూర్వ విద్యార్థులకు, అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఐపీఈలో పీజీడీఎం ప్రోగ్రామ్‌లకు ఎన్‌బీఏ అక్రెడిటేషన్, పూర్తి పీజీపీ నమోదు చేసుకున్న విద్యార్థులకు రూ.2కోట్ల స్కాలర్‌షిప్‌లతో పాటు ఆధునిక సౌకర్యాలను అందిస్తున్న విద్యార్థులకు సన్నద్ధ చేయగలుగుతున్నామని వివరించారు. కాగా, ఐపీఈలో నిర్వహించిన అలుమ్నీ మీట్‌లో రాణించిన పూర్వవిద్యార్థులను పాల్గొని ఒకరికొకరు పలకరించుకున్నారు. కార్యక్రమంలో 1995-97 నుంచి 2022-24 ఐపీఈలో విద్యనభ్యసించిన విద్యార్థులు, మాజీ సీజేఎం మహవార అలీ, పూర్వవిద్యార్థుల రిలేషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ముజామిల్ అహ్మద్ బాబా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విలీనంపై కసరత్తు

- పరిగి మున్సిపాలిటీలోకి ఆరు గ్రామాలు
- వ్యతిరేకిస్తున్న ఐదు గ్రామాల ప్రజలు
- ప్రస్తుత పాలకవర్గానికి దగ్గరపడుతున్న గడువు
- విలీన గ్రామాలతోనే పురపాలక సంఘానికి ఎన్నికలు?



పరిగి పురపాలక సంఘం కార్యాలయం

పరిగి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పరిగి మునిసిపాలిటీని విస్తరించనున్నారు. ప్రస్తుతం ఉన్న పుర పాలక సంఘంలో కొత్తగా ఆరు గ్రామ పంచాయతీలు విలీనం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ప్రక్రియను అధికారులు కసరత్తు చేస్తున్నారు. రెండు రోజుల కిందట రాష్ట్రంలో కొత్తగా రెండు, కార్పొరేషన్లు, 12మున్సిపాలిటీల ఏర్పాటుతో పాటు ఐదు కిలోమీటర్ల దూరంలోపు ఉన్న గ్రామాలను విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల అసెంబ్లీ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కూడా పరిగి మున్సిపాలిటీ విస్తరణపై మాట్లాడిన సంగతి తెలిసిందే. గతంలో పంచాయతీగా ఉన్న పరిగి 2018 ఆగస్టు 2న మున్సిపాలిటీగా అవతరించింది. పరిగి మునిసిపాలిటీ 15వార్డుల విభజనతో 2020 జనవరిలో ఎన్నికలు జరుగగా, వచ్చే జనవరి నాటికి పాలక వర్గం గడువు ముగుస్తుంది. కొత్తగా విలీనం కానున్న గ్రామాలతోనే వచ్చే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు కిలోమీటర్ల పరిధి వరకు ఉన్న గ్రామాలను మునిసిపాలిటీలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పరిగి మునిసిపాలిటీ పరిధిలో 15వార్డులు 5,132 కుటుంబాలు ఉన్నాయి. 2011లెక్కల ప్రకారం 18,241 జనాభా ఉంది. ప్రస్తుతం అంచనా మేరకు 35వేల వరకు జనాభా ఉంటుంది. తాజాగా పరిగిలో 18,541 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 10,312 పురుషులు, 10,053 మంది మహిళా ఓటర్లు ఉంటారు. ఆరుగ్రామాల విలీనంతో ఓటర్ల సంఖ్య భారీగా పెరుగనుంది. కొత్తగా 6650మంది ఓటర్లు మునిసిపల్ పరిధిలోకి రానున్నారు. విలీన గ్రామాలతో పరిగి మునిసిపల్ పరిధిలో 15నుంచి 22 వార్డులకు పెరిగే అవకాశం ఉంది.

విలీనం కానున్న గ్రామాలివే..

పరిగి మున్సిపాలిటీకి ఐదు కిలోమీటర్ల పరిధిలోని ఉన్న ఆరుగ్రామాలను విలీనం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల వివరాలను అధికారులు మునిసిపల్ శాఖకు పంపించారు. ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న సుల్తాన్‌పూర్, సయ్యద్‌మల్కాపూర్, రుకుంపల్లి, నస్కల్, నజీరాబాద్, శాఖాపూర్ గ్రామాలను పరిగి మున్సిపాలిటీలో విలీనానికి సిద్ధం చేశారు. నస్కల్ గ్రామంలో 964 కుటుంబాలు ఉండగా, 2606మంది ఓటర్లు ఉన్నారు. నజీరాబాద్‌లో 388కుటుంబాలకు గాను 1035ఓటర్లు, సయ్యద్‌మల్కాపూర్‌లో 327కుటుంబాలకుగాను 830 ఓటర్లు, రుకుంపల్లిలో 198 కుటుంబాలకు గాను 573మంది ఓటర్లు ఉన్నారు. శాఖాపూర్‌లో నివాసాలు లేవు. ఈగ్రామ పరిధిలో భూములు మాత్రమే ఉన్నాయి.

వ్యతిరేకిస్తున్న ఐదు గ్రామాలు

పరిగి మున్సిపాలిటీలో విలీనానికి ఐదుగ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. సుల్తాన్‌పూర్, సయ్యద్‌మల్కాపూర్, రుకుంపల్లి, నస్కల్, నజీరాబాద్, శాఖాపూర్ గ్రామాలు మున్సిపాలిటీలో విలీనానికి ప్రతిపాదించారు. అయితే ఐదు గ్రామాల ప్రజలు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. సుల్తాన్‌పూర్, సయ్యద్‌మల్కాపూర్, రుకుంపల్లి, నస్కల్, నజీరాబాద్ గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించగా ప్రజలు తమ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నస్కల్ గ్రామస్థులు వందలాది మంది వచ్చి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని కలిసి మున్సిపాలిటీలో కలపొద్దని విన్నవించారు. పట్టణ పరిధిలోకి వెళ్తే ప్రధానంగా ఉపాధి హామీ పథకం వర్తించదని, అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసే అనేకరకాల పథకాలకు దూరం అవుతామని ప్రజలు భావిస్తున్నారు.

సాగుచేసే రైతులందరికీ 'రైతు భరోసా'

ఏఎంసీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ



ఆమనగల్లు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): సాగు చేసే ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తుందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ తెలిపారు. జనవరి నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గీత మాట్లాడుతూ రైతు భరోసా విషయంలో అనుమానాలు, అపోహలకు తావులేదన్నారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన విధంగా ఎకరాకు రూ. 15 వేలు పెట్టుబడి సాయం అందించడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. సాగు చేయని భూములకు పెట్టుబడి సాయం ఇవ్వమంది. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకొని ప్రభుత్వ ఖజానాను గుండికొట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా చేపడుతుందని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలు సత్ఫలితాలిస్తున్నాయని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని గీత తెలిపారు.

సాగుభూముల మీదుగా హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేయొద్దు

ఎంపీ మల్లు రవికి కడ్తాల రైతుల వినతి



ఎంపీ మల్లు రవికి వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, జీవీఎస్ రెడ్డి

కడ్తాల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): సాగు చేసుకుంటున్న పంట పొలాల నుంచి హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకుండా చూడాలని కడ్తాల రైతులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవిని కోరారు. 765 కేవీ హైటెన్షన్ పోల్ సర్వే మార్కింగ్‌ను వెంటనే నిలిపివేయించి తమ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కడ్తాల మండల కేంద్రంలో ఆదివారం పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహలతో కలిసి డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణల ఆధ్వర్యంలో రైతులు ఎంపీ మల్లు రవిని కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయేతర పొలాల మీదుగా ఇతర ప్రాంతం నుంచి లైన్‌ను ఏర్పాటుచేసి తమకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. కడ్తాల గ్రామాన్ని ఆనుకొని 66 సర్వే నెంబర్లలోని 150 మంది రైతుల పంటపొలాల మీదుగా 765కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎల్అండ్‌టీ సంస్థ శ్రీకారం చుట్టి లైన్ మార్కింగ్ చేశారని ఎంపీకి వివరించారు. బీదర్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు ఏర్పాటుచేసే కొత్త హైటెన్షన్ లైన్‌ను తమ పొలాల మీదుగా ఏర్పాటు చేస్తే రూ.కోట్ల విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డున పడుతారని నాయకులు విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని ఆనుకొని లైన్ ఏర్పాటు చేయడం వల్ల దినదినాభివృద్ధి చెందుతున్న కడ్తాల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, లైన్ ఏర్పాటు మార్గంలో అనేక చోట్ల వెంచర్లు, కోళ్ల పరిశ్రమలు, పాడిషెడ్లు, వ్యవసాయ బోర్లు ఉన్నాయని ఎంపీకి వివరించారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకొని హైటెన్షన్ పోల్ అలైన్‌మెంట్ మార్చాలని శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, రామకృష్ణలు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి హైటెన్షన్ లైన్‌ను మార్చేలా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు అభిషేక్ రెడ్డి, కాంటేకార్ శ్రీను, గోరటి శేఖర్, క్యామ రాజేశ్, బోసు రవి, వెంకటరెడ్డి, రాములు, జంగారెడ్డి, జంగయ్య, తిరుపతిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పాండు,మల్లేశ్, గణేశ్, శేఖర్‌రెడ్డి, శివకుమార్, సేవ్యానాయక్, చెన్నయ్య, మహేశ్, స్వామి, శ్రీకాంత్, జంగయ్య, రమేశ్, రవి, నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్‌పతినాయక్, తదితర రులు ఉన్నారు.



మాట్లాడుతున్న జ్ఞానవత్సల స్వామి

ధ్యాన మార్గంతో సంకల్ప శక్తి

(5వ పేజీ తరువాయి..)

వీడియో సందేశాలను వినిపించారు. ఈసందర్భంగా ప్రతీజ్ కూతురు పరిణితి మాట్లాడుతూ ప్రపంచాన్ని ధ్యానమయం చేసే లక్ష్యంతో ప్రతిష్ఠంగా ముందుకు సాగాలన్నారు. కర్నూల్‌లో ప్రతీజ్ ప్రారంభించిన ధ్యాన విప్లవం నేడు విశ్వవ్యాప్తం అయ్యిందన్నారు. ప్రముఖ సినీ హైదరాబాద్ రామకృష్ణులు మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస ధ్యానమని, దాన్ని ప్రతీ ఒక్కరు అలవరచుకుని ఆనందమయ జీవితాన్ని పొందాలన్నారు. మండలంలో నయం కాని ఎన్నో రుగ్మతలు ధ్యానం, యోగ ద్వారా తొలిగిపోయాయని వారు పేర్కొన్నారు. గుజరాత్ స్వామి నారాయణ ఆలయ అర్చకుడు జ్ఞానవత్సల స్వామి పిరమిడ్‌ను సందర్శించి ధ్యానులనుద్దేశించి సందేశమిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లీలాలక్ష్మారెడ్డి, స్వాధ్యాయ యోగ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి, పీఎస్‌ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ దాలియా, జగదీశ్ రెడ్డి, కిషన్ రెడ్డి, పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు హన్మంతరావు, సాంబశివరావు, మాధవి, లక్ష్మి, దామోదర్ రెడ్డి, అన్నాస్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు: మహాపడి పూజలో ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

కందుకూరు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు అయ్యప్ప మాలలు ధరించడం శుభపరిణామమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన యువకులు 26 మంది నలభై ఐదు రోజులక్రితం అయ్యప్ప మాలలు ధరించారు. ఈమేరకు ఆదివారం కందుకూరులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన అయ్యప్ప ఇరుముడి మహాపడి పూజలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సబిత మాట్లాడుతూ రెండు నెలలుగా ఏ గ్రామానికి వెళ్లినా అయ్యప్ప నామస్మరణతో భక్తి వాతావరణం నెలకొంటోందని గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు తాళ్ల అనూరాధ, కాసుల రామకృష్ణారెడ్డి, సాధ మల్లారెడ్డి, నాయకులు దిగురింత నర్సింహారెడ్డి, తాళ్ల కార్తీక్, ఏజే దామోదర్‌గౌడ్, సామ ప్రకాశ్‌రెడ్డి, పొట్టి ఆనంద్, ఎస్. వెంకటేశ్, ఎస్. వెంకటేశ్వర్‌గౌడ్, బొక్క దీక్షిత్‌రెడ్డి, కె.ప్రశాంత్‌రావు, గణేష్, అంజయ్య, జంగయ్య, ఉదయ్‌కిరణ్, అఖిల్, సతీష్, శ్రీధర్, దిరుపతయ్య, రామిడి రాంరెడ్డి, కామేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదం వితరణ చేశారు.

యాచారం: మండలంలోని మొండిగౌరెల్లిలో అయ్యప్పస్వామి నామస్మరణతో గ్రామం మారుమోగింది. వివిధ గ్రామాలకు చెందిన దీక్షాపరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రత్యేక పూజలు చేశారు. చందర్‌నాయక్‌గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాపడిపూజ అనంతరం దీక్షాపరులు ఇరుముడి కట్టించుకొని అంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం దీక్షా పరులు ఇరుముడితో శబరిమలయాత్రకు బయలుదేరారు.

మొయినాబాద్ రూరల్: మండల పరిధిలోని సురంగల్ గ్రామం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. 41 రోజుల పాటు అయ్యప్పదీక్ష చేసి శబరిమలకు బయలుదేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మహాపడిపూజ, ఇరుముడి పూజ వైభవంగా నిర్వహించారు. ఈగ సాయి కిరణ్‌రెడ్డి, ఈగ యాదిరెడ్డి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన పూజలో స్వాములు ఇరుముడులు కట్టుకుని శబరిమలకు తరలివెళ్లారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేక పూజలు చేశారు.



మొయినాబాద్ రూరల్ : పూజలో ఎమ్మెల్యే కాలె యాదయ్య

పరిగి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి అన్నారు. పరిగిలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొని పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ అశోక్, ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్, నాయకులు అంజనేయులు, ఎం.రాజేందర్, బి.ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

మోమిన్‌పేట: మండలంలోని రాళ్లగూడుపల్లిలో మహపడి పూజను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎంసాని తమ్మ రాములుగౌడ్ కుమారుడు బాలకృష్ణగౌడ్ స్వగృహంలో అయ్యప్ప పడి పూజ నిర్వహించారు.

చికెన్ బిర్యానీలో బ్లేడ్!

- కష్టమర్ల అవాక్కు.. పోలీసులకు ఫిర్యాదు
- కావాలనే చేశారు: రెస్టారెంట్ యాజమాన్యం



చికెన్ బిర్యానీలో బ్లేడ్

మహేశ్వరం రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): హోటళ్లలో తినే పదార్థాల్లో సహజంగా పురుగులు, బొద్దింకలు రావడం చూశాం. కానీ మహేశ్వరం పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఏకంగా బిర్యానీలో బ్లేడ్ వచ్చింది. ఈ సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండలం, మక్త అనంతారంకు చెందిన బింగి ఆజయ్యయాదవ్ తమ మిత్రులతో కలిసి మహేశ్వరం గేట్ వద్ద ఉన్న ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయగా.. వెయిటర్ బిర్యానీ తీసుకొచ్చాడు. అనంతరం బిర్యానీ తింటుండగా.. అందులో బ్లేడ్ ప్రత్యక్షమైంది. బార్ యాజమాన్యాన్ని పిలిచి బిర్యానీలో బ్లేడ్ వచ్చిందని నిలదీయగా.. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దాంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దాంతో అజయ్యయాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, బిర్యానీలో బ్లేడ్ వచ్చిందని కావాలనే క్రియేట్ చేశారని ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం తెలిపింది. బిర్యానీ చేసే క్రమంలో బియ్యాన్ని నీళ్లలో మూడుసార్లు కడిగి వడపోస్తామని, అప్పుడు రాని బ్లేడ్ తరువాత ఎలా వచ్చిందన్నారు. కావాలనే బార్ పరువు తీయాలని ఇలా చేశారని బార్ యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు.

బిర్యానీలో ఇనుప ముక్కలు!

కస్టమర్లపై హోటల్ నిర్వాహకుల దాడి

హుడాదు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): హోటల్‌లో భోజనం చేసేందుకు వచ్చిన యువకులను హోటల్ యజమాని వర్కర్లతో కలిసి దాడిచేసి చితకబాదారు. ఈ సంఘటన హుడూరు మండల పరిధిలోని టెట్టపల్లి గేటు సమీపంలోని నక్ష త్ర రెస్టారెంట్‌లో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం రేగడిఘనాపూర్‌కు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం మధ్యాహ్నం నక్షత్ర రెస్టారెంట్‌లో భోజనానికి వెళ్లారు. అనంతరం బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. వెయిటర్ బిర్యానీ తెచ్చి ప్లేట్లో పెడుతుండగా ఇనుప ముక్కలు వచ్చాయి. యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా.. వేరే బిర్యానీ ఇచ్చారు. అది కూడా నాసిరకంగా ఉండటంతో యువకులు, నిర్వాహకుల మధ్య మాటా మాటా పెరిగింది. నక్షత్ర హోటల్ యాజమాన్యం ఆరుగురు యువకులపై నలుగురు యువకులు చితకబాదగా ఇద్దరు తప్పించుకున్నారు. యువకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదనరెడ్డి చెప్పారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషిచేద్దాం


పీవీ రావు, వెంకటస్వామిలకు నివాళులర్పిస్తున్న నాయకులు

పరిగి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మాల మహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామిల వర్ధంతి సందర్భంగా ఆదివారం పరిగిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగిలోని బాలసదనంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. మహనీయుల స్ఫూర్తితో మాలల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరముందన్నారు. వెంకటస్వామి మాలల కోసం ఎంతో సేవలు అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఆర్.రాములు, నాయకులు అనంతరాములు, వసంత్‌కుమార్, ఎల్.శ్రీనివాస్, చందు, శ్రవణ్‌కుమార్, బి.రాములు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఆఫీసర్లు వచ్చేస్తున్నారు!

- నాలుగు మున్సిపాలిటీల్లో 97 వార్డులు
- కొడంగల్, పరిగికి పూర్తిస్థాయి కమిషనర్లు
- ప్రజలకు అందనున్న మెరుగైన సేవలు
- ప్రక్షాళన దిశగా మున్సిపల్ వ్యవస్థ

తాండూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పాలనలో అస్తవ్యస్థమైన మున్సిపల్ వ్యవస్థను చక్కదిద్దే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజా అవసరాలను గుర్తించి చర్యలు తీసుకోనేందుకు వార్డుకో అధికారిని నియమించారు. పూర్తిస్థాయిలో వార్డు ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఈ వ్యవస్థను తీసుకువచ్చారు. మున్సిపల్‌లో పూర్తిస్థాయిలో యంత్రాంగాన్ని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ నుంచి కింది స్థాయి వరకు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా మంగళ, బుధవారాల్లో వార్డు ఆఫీసర్లు, అకౌంటెంట్‌లు మున్సిపల్‌లో బాధ్యతలు చేపట్టే ప్రక్రియ కొనసాగుతుంది. తాండూరుతో పాటు ఇతర మున్సిపాలిటీల్లో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతున్నది.


తాండూరు మున్సిపల్ కార్యాలయం

వార్డు ఆఫీసర్ల విధులు

రోజువారీ పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణ, శానిటరీ మాస్టర్స్, కార్మికుల పనిని పర్యవేక్షించుట, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, వ్యర్థాల విభజన, ప్లాస్టిక్ నిషేదం, వార్డు లెవల్ శానిటేషన్ ప్లాన్ అమలు చేయడం, మురుగుకాల్వలు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేయించడం, అంటు వ్యాధుల నివారణ, నియంత్రణకు చర్యలు, ప్రభుత్వ, ప్రైవేటు, మార్కెట్లు, మటన్, చికెన్ స్టాల్స్ స్లాటర్‌హౌస్‌లను చక్కగా శుభ్రంగా ఉండేలా చూసుకోవడం చేపట్టాలి. ఘన, ద్రవ వ్యర్థాల నివారణ, వీధి దీపాల, నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలి. ఇంటి పన్నులను, హరితహరం వంద శాతం చేపట్టాలి. నర్సరీలు, ప్లాంటేషన్, ఎవెన్యూ, ట్రీపార్కులను అభివృద్ధి పర్చాలి. సామాజిక భద్రత పథకం కింద పింఛన్లు, సంక్షేమ పథకాలు, పట్టణ పేదరికం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. పలు రకాల పన్నులు, చార్జీలను, ఆస్తి పన్ను యొక్క నెలవారీ జాబితాలు తయారు చేసి కార్యాలయంలో అందజేయాలి.

కమిషనర్ పోస్టులు

కొత్తగా ఏర్పాడిన కొడంగల్, పరిగి మున్సిపాలిటీలకు గత నాలుగేళ్లుగా కమిషనర్ పోస్టులు మంజూరు కాలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు పోస్టులను మంజూరు చేసింది. కొడంగల్, పరిగికి పూర్తిస్థాయి కమిషనర్ నియామకమయ్యారు.

వార్డు ఆఫీసర్ల పోస్టులు భర్తీ

తాండూరు మున్సిపాలిటీలో 36వార్డులు ఉన్నాయి. ఇందులో 16వార్డులకు వార్డు ఆఫీసర్లు ఉండగా ఖాళీగా ఉన్న 20పోస్టులను మంజూరు చేసి గ్రూప్- 4 కింద నియమకం చేపట్టి 20పోస్టులను భర్తీ చేసింది. కొడంగల్‌లో 12వార్డులు ఉండగా అక్కడ ఇప్పటి పూర్తిస్థాయి వార్డు ఆఫీసర్లు ఉన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీలో 34వార్డులు ఉండగా ఇప్పటికే ఆరుగురు కొనసాగుతుండగా 28మందిని కొత్తగా నియమించారు. పరిగిలో 15వార్డులుండగా 14మంది వార్డు ఆఫీసర్లు ఉండటంతో కొత్తగా ఒకరిని నియమించారు.

జూనియర్ అకౌంటెంట్ల నియామకం

తాండూరుతో పాటు కొడంగల్, పరిగిలకు కొత్తగా జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్లను నియమించారు. దీంతో అకౌంటింగ్ పూర్తిస్థాయిలో కొనసాగే అవకాశం ఉంది. గతంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు అకౌంట్ విభాగాన్ని చూసేవారు. ప్రస్తుతం అకౌంట్స్ విభాగం కొత్త వారిని నియమించడంతో మున్సిపాలిటీలు గాడిలో పడనున్నాయి.

అంతా మా ఇష్టం!

(5వ పేజీ తరువాయి)

పార్టీలు చేసుకునేందుకు సౌకర్యాలు కల్పించి వేల రూపాయాలు అద్దె వసూళ్లు చేస్తున్నారు. కానీ, ఇందులో ప్రభుత్వానికి మాత్రం ఒక్కపైసా కూడా పన్నులు చెల్లించకపోవడం గమనార్హం.

బిల్ కలెక్టర్ల కనుసన్నల్లోనే..

మరో మేజర్ గ్రామ పంచాయతీ కీసర. ఇక్కడ పరిస్థితి మరీ దారుణం. వార్డు కార్యాలయంలో మొత్తం బిల్ కలెక్టర్ల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయి. వారు చెప్పిందే అక్కడ వేదం అన్నట్లుగా వార్డు కార్యాలయ అధికారి తన పని తీరు ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అదే అసరాగా చేసుకొని కొంత మంది అక్రమార్కులు బిల్ కలెక్టర్లను తమ గుప్పిట్లో పెట్టుకొని అక్రమంగా అనుమతులు తీసుకొని ఇష్టానుసారంగా బహుళ అంతస్థులు నిర్మిస్తున్నారు. గ్రామంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్నారని, ఆయా నిర్మాణాలపై చర్యలు తీసుకోలేమని వార్డు కార్యాలయం అధికారులు నిర్మోహమాటంగా వివరణ ఇస్తుండటం చర్చనీయాంశమైంది. అలాగే చీర్యాల్‌లో సెల్లార్ల విషయంపై స్థానిక అధికారిని వివరణ అడుగ్గా తమకేం సంబంధం లేదని, అంతా మున్సిపల్ అధికారులు చూసుకుంటున్నారంటు సమాధానం దాటవేశారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

మేడ్చల్ కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఇప్పటివరకు ఒక్కసారి కూడా అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో జిల్లా ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ గాడితప్పిందని, సమస్యలు పరిష్కరించడంలో జిల్లా, మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


చీర్యాల్‌లో అక్రమంగా సెల్లార్‌తో పాటు, అక్రమ నిర్మాణం

నవభారత్ యువజన సంఘం నూతన కార్యవర్గం


నూతనంగా ఎన్నికైన నవభారత్ యువజనసంఘం కార్యవర్గం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలోని నవభారత్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎనుకున్నారు. అధ్యక్షుడిగా కోరుబోతూ కుమార్, ఉపాధ్యక్షుడిగా కాసం శ్రీశైలంయాదవ్, ఎండీ కాసిం, ప్రధానకార్యదర్శిగా సాయిబాబా, కార్యదర్శులుగా గోపి, సాయికిరణ్, కోశాధికారిగా ప్రశాంత్‌కుమార్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నవభారత యువజన సంఘంను అన్ని రంగాల్లో అభివృద్ధిలో నడిపించడానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. యువతలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్, ప్రభాకర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తాండూరు రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తిచెందిన వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని చెంగోల్‌లో చోటుచేసుకుంది. కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెన్‌గోముల్ గ్రామానికి చెందిన నర్సగాళ్ల రమేష్(33)కు మిర్యాణ్‌కు చెందిన అనితతో 12ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పదేళ్ల కుమారుడు ఉన్నాడు. రమేష్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో భార్య, భర్తల మధ్య సంసారం విషయంలో గొడవలు జరిగాయి. ఇదే విషయంలో రమేష్ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. నాలుగేళ్లుగా ఆమె పుట్టింట్లోనే ఉండిపోవడంతో రమేష్ కుటుంబీకులు పంచాయితీ పెట్టి సర్దిచెప్పినా ఆమె రాలేదు. దీంతో మనస్తాపానికి గురైన రమేష్ మద్యానికి అలవాటుపడ్డాడు. తీవ్ర మనస్తాపంలో ఉన్న రమేష్ ఆదివారం సాయంత్రం ఇంట్లో చీరతో ఉరేసుకుని వేలాడుతుండగా తల్లి అనంతమ్మ గమనించింది. వెంటనే అరుపులు, కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి రమేష్‌ను కిందికి దించారు. అక్కడి నుంచి వెంటనే ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

పూడూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కుర్చీపై నుంచి కింద పడి వృద్ధురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ పోలీసులు తెలిపిన వివరాలిలాఉన్నాయి. చెన్‌గోముల్ గ్రామానికి చెందిన సామగోళ్ల మాణెమ్మ(76) ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటల ప్రాంతంలో పరిగి మండలంలోని రంగాపూర్‌లో ఉంటున్న తన అక్క చంద్రమ్మను చూసేందుకు వెళ్లింది. 21వ తేదీన ఉదయం 8గంటలకు అక్క ఇంటి ముందు కుర్చీలో కూర్చున్న మాణెమ్మ ఉన్నట్టుండి కిందపడిపోయింది. వెంటనే కుటుంబసభ్యులు వికారాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. బీపీ తగ్గడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పంపించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలి మనవడు సామాగోళ్ల విష్ణు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

పొట్టిగడ్డ తండాలో మేకలు చోరీ

కులకచర్ల, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పటేల్ చెరువు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్టిగడ్డ తండాలో కాట్రావత్ బాన్యనాయక్‌కు చెందిన ఐదు మేకలు చోరీకి గురయ్యాయి. నాలుగు రోజుల కిందట గుర్తు తెలియని దుండగులు తన మేకలను ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయాడు. మేకల కోసం ఎంత వెతికినా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

చలిగాలులతో జాగ్రత్త


డాక్టర్ ప్రవీణ్‌కుమార్

పరిగి,డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): చలిగాలులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చిట్యాల ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకనటలో సూచించారు. రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు వస్తున్నాయని తెలిపారు. చలికారణంగా జబ్బులు వచ్చే అవకాశం ఉందని, అందుకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలన్నారు. వాకింగ్, వ్యాయామం చేయడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, వివిధ రోగాలు ఉన్నవారు వాకింగ్‌కు వెళ్లకపోవడమే మంచిదన్నారు.

వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం


వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రకాశం

నవాబుపేట, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దళిత బాంధవుడు, రాజకీయ కురువృద్ధుడు వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీటీసీ న్యాలం ప్రకాశం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆదివారం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల కోసం వెంకటస్వామి ఎంతో కృషి చేశారన్నారు. వెంకటస్వామి వర్ధంతికి అధికారులు గైర్హాజరు కావడంతో దళిత సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి


సీఎం సహాయ నిధి చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పేద ప్రజలకు అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని నాందర్‌పూర్ గ్రామానికి చెందిన రమేశ్‌గౌడ్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.40వేలు విలువ గల సీఎం సహాయ నిధి చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభారాణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు


అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకుల నిరసన

దోమ, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ గురించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని దళిత సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం దోమ మండలంలోని బొంపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, మైనారిటీ నాయకులు బాబర్ షేర్‌ఖాన్, రామన్న మాదిగ, మోయిజ్, ముక్తార్, రమేశ్, రియాజ్, ఫైముద్దీన్, మహేశ్, ఫిరోజ్, జంగయ్య, జుబేర్, మహబూబ్, బషీర్, హైమద్, సలీం, శ్రీకాంత్, నర్సిములు, జహీర్, అరుణ్, జీవన్, షమీర్, విజయ్, చరణ్, రాము, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

26న ఉచిత కంటి వైద్యశిబిరం

కొడంగల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26న కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆప్తాల్మిక్ వైద్యుడు హరినాథ్‌నెహ్రూ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కొడంగల్ లయన్స్‌క్లబ్ సంయుక్త సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

రక్తదానం అభినందనీయం: ఎమ్మెల్యే


రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): రక్తదానం అభినందనీయమని, రక్తం దానం చేసే వ్యక్తులు ప్రాణదాతలుగా నిలిచిపోతారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని సాయిపూర్ ఉర్దూ ఘర్‌లో జమైతే ఉమ్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రక్తదాతలను, ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ స్వప్న, స్థానిక కౌన్సిలర్ రత్నమాల, కౌన్సిలర్ వెంకన్నగౌడ్, సీనియర్ నాయకులు ధారాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, జమైతే ఉమ్లా ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాలిక్, హైమద్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

రేణుకా నాగఎల్లమ్మను దర్శించుకున్న మనోహర్‌రెడ్డి

తాండూరు పట్టణం గంజ్‌లో కొలువైన రేణుకా నాగఎల్లమ్మను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దర్శించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ రవీందర్‌గౌడ్, చైర్‌పర్సన్ స్వప్న, గంజి పెద్దలు పటేల్ శ్రీశైలం ఉన్నారు.

ఘనంగా మహిళా పోలీసు కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో మహిళా పోలీసు కానిస్టేబుళ్లు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన 1991 బ్యాచ్ మహిళా పోలీసు కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకుశాపూర్ శ్రీనిధి రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించారు. మొత్తం 21 మంది కానిస్టేబుళ్లు ఉండగా.. ప్రస్తుతం వారంతా వివిధ హోదాల్లో ఉన్నారు. ఇన్నాళ్లు వారి సర్వీసులోని అనుభవాలను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రథమ మహిళా పోలీసు కానిస్టేబుళ్లు అయిన పద్మ, హైమావతి, శ్యామలను 1991 బ్యాచ్ మహిళా పోలీసు కానిస్టేబుళ్లు సత్కరించి ఘనంగా సన్మానించారు.

నేడు క్రిస్మస్ వేడుకలు

తాండూరు రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): తాండూరు శివారులోని వైట్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నేడు(సోమవారం) క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు తాండూరు తహసీల్దార్ తారాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 1గంటలకు జరిగే ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హాజరవుతారని తహసీల్దార్ తెలిపారు. ఈ వేడుకల్లో పాస్టర్లు, క్రైస్తవులు హాజరుకావాలని ఆయన కోరారు. అదేవిధంగా భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

ఆరోగ్యమే నిజమైన సంపద


ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

(5వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అందరూ తమ శరీరానికి కాస్త సమయం కేటాయించాలని సూచించారు. శిబిరంలో సేవలు అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అక్కడ ఏర్పాట్లను మాజీ ఏఎంసీ చైర్మన్ రాంచందర్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, నాయకులు సుధాకర్ రెడ్డి, విశ్వనాథం, సత్యనారాయణ, కొండల్‌రెడ్డి, కిషన్‌నాయక్, అనంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారానికి త్వరలో ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తానని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హామీ ఇచ్చారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో పర్యటన సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంగ్యానాయక్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు గతంలో తమ సమస్యలు పరిష్కరించేందుకు ఇచ్చిన హామీలను గుర్తు చేసి, ప్రధాన డిమాండ్లను వివరించారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీని వెంటనే హైదరాబాద్ వచ్చి తనను కలవమని సూచించారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రిని కలిసి నివేదిస్తానని హామీ ఇచ్చారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రితో కలిసి ఉన్నందున సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మెసేంజర్ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, విజయ్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి ఉత్సవాలు

మోమిన్‌పేట్: మండలంలోని చక్రంపల్లి గ్రామంలో ఆదివారం భ్రమరాంభ సహిత మల్లికార్జునస్వామి ఉత్సవాల్లో స్పీకర్ ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయాలకతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నె శంకర్‌యాదవ్, మర్పల్లి ఏఎంసీ మహేందర్‌రెడ్డి, అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణగౌడ్, పెద్దగోళ్ల మానెయ్య, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, సురేందర్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వ్రత పూజలు


కొడంగల్: భక్తులకు తిరుప్పావై ప్రాముఖ్యతను వివరిస్తున్న శ్రీ ధరూరీ శ్రీనివాసచార్యులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): గోదాదేవికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస వ్రతపూజలు మండలంలోని ఎదులాబాద్‌లోని గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ధనుర్మాసంలో వచ్చిన మొదటి ఆదివారం కావడంతో భక్తులు నగరం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మాసం మొత్తం ఆలయ ధర్మకర్తలు తెల్లవారుజామున్నే ఆలయాన్ని శుభ్రం చేసి 30 పాశురాలు చదివి భక్తులకు వినిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ రాజగోపాలాచార్యులు, సేనామాచార్యులు, పురుషోత్తామాచార్యులు, పవనాచార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

కొడంగల్: పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున భక్తులకు 7వ రోజు తిరుప్పావై ప్రాముఖ్యతను శ్రీ ధరూరీ శ్రీనివాసచార్యులు వివరించారు.


ఆలయంలో భక్తులకు అర్చన చేస్తున్న టీపీ పవనాచార్యులు

అంతకు ముందు ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో..

తాండూరు రూరల్: మండలంలోని జినుగుర్తి మల్లికార్జునస్వామి ఆలయం వార్షికోత్సవం గ్రామంలో కురువ నర్సింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం తాండూరు డివిజన్ కురుమ సంఘం సభ్యులు మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు వారు తెలిపారు.


జినుగుర్తి మల్లికార్జునస్వామిని దర్శించుకున్న కురుమ సంఘం సభ్యులు

భగవద్గీత త్రైత సిద్ధాంతంపై ప్రచారం


భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలు అందజేస్తున్న కమిటీ సభ్యులు

శామీర్‌పేట, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దేవరయాంజాల్ లో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు భగవద్గీత త్రైత సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రచించిన భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆ కమిటీ సభ్యులు ఆగ్రామంలో తిరుగుతూ అందజేశారు.

కార్యకర్తలకు అండగా కేఎస్ఆర్ ట్రస్టు


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న శరత్

దోమ, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు కేఎస్ఆర్ ట్రస్టు ఎల్లవేళలా అండగా ఉంటుందని చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. దోర్నాల్‌పల్లికి చెందిన కేఎస్ఆర్ ట్రస్టు సభ్యుడు నితిన్‌సాగర్ తల్లి యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆదివారం గ్రామానికి వెళ్లి పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు.